www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | ఆదివారం, అక్టోబర్ 18,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:228 | పేజీలు: 8 | వెల: రూ.5/-

చీకటి, తొక్కిసలాట, ఓ ప్రకటన.

ఆనందోత్సాహాలతో వెలిగిపోవాల్సిన పండగ పందిరి... ఆర్తనాదాలతో నిండిపోయింది. భక్తి పారవశ్యంతో మార్మోగాల్సిన ప్రాంగణం.. మృత్యుఘోషతో దద్దరిల్లింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా నగరాన్ని పెను విషాదం కమ్మేసింది. పవిత్ర దుర్గా నవరాత్రుల్లో భాగంగా సప్తమి రోజున, ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బాగన్ సర్బోజనిన్ పూజా పందిరిలో జరిగిన తొక్కిసలాటలో 13 మంది మహిళలు, ఒక చిన్నారి సహా 19 మంది భక్తులు అసువులు బాశారు. మరో 25 మందికి పైగా తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.శనివారం సాయంత్రం. పండగ శోభతో చోర్‌బాగన్‌లోని సారదా పార్క్ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం వేలాదిగా భక్తులు పందిరి వద్ద బారులు తీరారు. సాయంత్రం 7:40 గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది.

తెలంగాణ నీళ్లను
తరలించే కుట్ర



- తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

ఏపీ స్థానిక ఎన్నికలు

- ఏపీ స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా విడుదల
- రెండు కార్పొరేషన్లు, ఏడు మున్సిపాలిటీలలో పోటీకి నిర్ణయం
- అనంతపురం మేయర్ అభ్యర్థిగా కోట్ల అజేష్ బాబును ప్రకటించిన బీజేపీ



విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలి

- ఎల్ నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఆస్తుల చిట్టా

రూ.1509 కోట్ల ఆస్తులు.. కానీ ఖర్చే ఎక్కువ!



- బ్యాంకు డిపాజిట్ల రూపంలోనే రూ.1431 కోట్ల నిధులు
- ఆదాయం రూ.114 కోట్లు, ఖర్చు రూ.162 కోట్లు
- ఆదాయం కంటే రూ.48 కోట్లు పెరిగిన ఖర్చులు
- ప్రచార కార్యక్రమాల కోసం రూ.137 కోట్ల భారీ వ్యయం
- తగ్గిన పార్టీ జనరల్ ఫండ్.. ఈసీకి ఆడిట్ నివేదిక

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన
విధించాలి



ఆన్‌లైన్ గేమింగ్ ముఠా
గుట్టురట్టు

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది.ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణకు నేటి నుంచి వర్ష సూచన

- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరంపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది.
ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా ంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4



.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.

ఏపీలో దంచికొడుతున్న
వానలు

- తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్ 22 వరకు విస్తారంగా వర్షాలు
- తెలంగాణలోని పలు జిల్లాలకు హెచ్చరిక జారీ



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్టోబర్ 22 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కొనసాగుతాయని తెలిపిందితెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేయగా, శుక్రవారం కురిసిన కుండపోత వానకు తిరుపతి విమానాశ్రయం జలమయమైంది.రానున్న రోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ వర్తిస్తుందని తెలి పింది.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు
త్వరలో చెల్లిస్తాం

- అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి
- సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి
- అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు. వారి పెండింగ్ బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు.

పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ప్రైవేట్, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆంక్షలు
- సోషల్ మీడియాలో పోలీసుల డ్యాన్స్ వీడియోలు వైరల్ కావడంతో ఈ నిర్ణయం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌లో డ్యాన్సులు చేయడంపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇకపై యూనిఫామ్ ధరించి వినోద కార్యక్రమాల్లో పా ల్గొన్నా, డ్యాన్సులు చేసినా కఠిన క్రమశిక్షణా చర్యలు తీసు కుంటామని ఆయన శుక్రవారం హెచ్చరించారు. ఈ మేర కు రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్ల అధిపతులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల కాలంలో పలువురు పో లీసు సిబ్బంది, అధికారులు పండుగలు, ప్రైవేట్ కార్య క్రమాల్లో యూనిఫామ్‌లోనే డ్యాన్సులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గణేశ్ నిమజ్జనం, మేడారం జాతర, వీడ్కోలు సమావేశాలు వంటి సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలు పోలీసు శాఖ క్రమశిక్షణపై ప్రజా వి మర్శలకు



దారితీశాయి. ఈ నేపథ్యంలో డీజీపీ తాజా ఆ దేశాలు జారీ చేశారు.

బిస్కెట్ల తయారీలో
పశువుల దాణా

- ప్రియగోల్డ్ బిస్కెట్లలో పశువుల దాణా వాడినట్లు ఎఫ్ఎస్-ఎస్ఏఐ ఆరోపణ

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'ప్రియగోల్డ్' బిస్కెట్ల తయారీలో పశువుల దాణా వినియోగిస్తున్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంచలన ప్రకటన చేసింది. ఈ తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గాను, ప్రియగోల్డ్ తయారీ సంస్థ అయిన 'సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో లిమిటెడ్'పై ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు శనివారం వెల్లడించింది.

హైదరాబాద్ డబుల్ డెక్కర్ బస్సులకు బ్రేక్..

- భాగ్యనగరంలో నిలిచిపోయిన డబుల్ డెక్కర్ బస్సు సర్వీసులు
- నెల రోజులుగా షెడ్డుకే పరిమితం
- నిర్వహణ బాధ్యతలు తీసుకుని విఫలమైన పర్యాటక శాఖ

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డబుల్ డెక్కర్ బస్సులు నెల రోజులుగా రోడ్డెక్కడం లేదు. పండుగ సెలవుల నేపథ్యంలో నగరాన్ని చూసేందుకు వస్తున్న పర్యాటకులకు ఇది తీవ్ర నిరాశ కలిగిస్తోంది. హెచ్ఎండీఏ నుంచి నిర్వహణ బాధ్యతలను పర్యాటక శాఖ స్వీకరించినప్పటికీ, వాటిని నడపడంలో విఫలమైంది. దీంతో అత్యంత వైభవంగా ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు ప్రస్తుతం షెడ్డుకే పరిమితమయ్యాయి.గతంలో హెచ్ఎండీఏ సుమారు రూ.13 కోట్ల వ్యయంతో ఆరు ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసింది. ఒక్కో బస్సులో 65 మంది ప్రయాణించే వీలుంది.



పండుగ పూట ప్రజలకు ఊరట

- దసరా సెలవుల్లో కూల్చివేతలకు పాల్పడవద్దన్న హైకోర్టు
- ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉన్న భూములకు వర్తింపు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం))



దసరా పండుగ సెలవుల నేపథ్యంలో తెలంగాణలో ఎటువంటి కూల్చివేతలు చేపట్టవద్దని, ఆస్తులను ఖాళీ చేయించే చర్యలకు దిగవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 17 నుంచి 25వ తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వం, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉన్న భూములు, ఆస్తుల విషయంలో ఈ ఆదేశాలు వర్తిస్తాయని పేర్కొంది.

విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు.గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

హైదరాబాద్ డబుల్ డెక్కర్ బస్సులకు బ్రేక్..

మొదటి పేజీ తరువాయి

పండుగ సెలవుల్లో ఇబ్బందులు పడుతున్న నగర సందర్శకులు

హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ప్రయాణానికి ప్రత్యామ్నాయం కరవు



. ట్యాంక్‌బండ్, అసెంబ్లీ, చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ వంటి ప్రధాన పర్యాటక మార్గాల్లో వీటిని ఉచితంగా నడిపారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో విజయవంతంగా నడిచిన ఈ బస్సుల నిర్వహణ బాధ్యతలను ఇటీవల పర్యాటక శాఖకు అప్పగించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గత నెల 27 నుంచే ఈ బస్సులను తిరిగి ప్రారంభిస్తామని పర్యాటక శాఖ అధికారులు ప్రకటించారు. బస్సులకు కొత్త రంగులు వేసి, హైదరాబాద్ అందాలను ప్రతిబింబించే స్టిక్కర్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కానీ, చెప్పిన తేదీ దాటి నెల రోజులు గడుస్తున్నా ఒక్క బస్సు కూడా రోడ్డెక్కలేదు. ప్రస్తుతం ఈ బస్సులన్నీ సంజీవయ్య పార్కులోని ప్రత్యేక షెడ్‌లో నిలిపి ఉంచారు.బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు నగరానికి వస్తున్నారు. ముఖ్యంగా హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల్లో తిరిగేందుకు ఇతర వాహనాలకు అనుమతి లేకపోవడంతో డబుల్ డెక్కర్ బస్సులే ప్రధాన ఆధారం. అవి అందుబాటులో లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడం వల్ల వారిపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఓ కుటుంబం సచివాలయం నుంచి సంజీవయ్య పార్కుకు వెళ్లాలంటే రూ.400 నుంచి రూ.600 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని సందర్శకులు వాపోతున్నారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ఈ బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని నగరవాసులు, పర్యాటకులు కోరుతున్నారు.

పండుగ పూట ప్రజలకు ఊరట..

మొదటి పేజీ తరువాయి

అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచన

ఖమ్మం జిల్లా మహిళ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉత్తర్వులు

అక్టోబర్ 25 వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టీకరణ

ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి తగిన ఆదేశాలు జారీ చేయాలని రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, వివాదాస్పద ఆస్తుల విషయంలో ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు చట్టప్రకారం నోటీసులు జారీ చేసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని కోర్టు స్పష్టం చేసింది.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామానికి చెందిన శీలం లీలావతి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రావణ కుమార్ ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. సర్వే నెం. 71/4లో ఉన్న తన 1.20 ఎకరాల భూమిలోని పశువుల పాకను ఖాళీ చేయించేందుకు అధికారులు యత్నిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కోర్టు, సదరు ఆస్తి విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

మొదటి పేజీ తరువాయి

దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు

షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి

కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమా) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది."ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "వీ+వీ91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్జమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు.బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది.

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ ఆస్తుల చిట్టా

మొదటి పేజీ తరువాయి

పదేళ్ల పాటు తెలంగాణలో అధికారంలో ఉన్న 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్) ఆర్థిక వ్యవహారాలు ఆసక్తికరంగా మారాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పార్టీ సమర్పించిన ఆడిట్ రిపోర్ట్ ప్రకారం మొత్తం ఆస్తులు రూ.1,509 కోట్లుగా ఉండగా.. అదే ఏడాది ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా నమోదైంది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన ఈ నివేదిక, పార్టీ ఆర్థిక వనరులు, వ్యయాలపై స్పష్టమైన చిత్రాన్ని ఆవిష్కరించింది.ఆడిట్ రిపోర్ట్ ప్రకారం.. 2026 మార్చి 31 నాటికి బీఆర్ఎస్ పార్టీకి ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.1,509 కోట్లు. ఇందులో సింహభాగం, అంటే రూ.1,431 కోట్లు బ్యాంకుల్లో నగదు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోనే ఉన్నాయి. వీటిలో రూ.1,237 కోట్లు ఏడాదికి పైబడిన కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక డిపాజిట్లు కావడం గమనార్హం. భవనాలు, ఇతర భౌతిక ఆస్తుల విలువ రూ.66.26 కోట్లుగా, రుణాలు, అడ్వాన్సుల రూపంలో మరో రూ.11.77 కోట్లు ఉన్నట్లు పార్టీ తన నివేదికలో వెల్లడించింది.ఇక పార్టీ ఆదాయ, వ్యయాల వివరాలను పరిశీలిస్తే, 2025-26లో బీఆర్ఎస్‌కు వివిధ మార్గాల ద్వారా రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది.

ఏపీ స్థానిక ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో చర్చల అనంతరం ఈ జాబితాను ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఎన్నికల్లో భాగంగా బీజేపీ మొత్తం రెండు నగరపాలక సంస్థలు (కార్పొరేషన్లు), ఏడు పురపాలక సంఘాల్లో (మున్సిపాలిటీల్లో) పోటీ చేయనుంది.బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఈ వివరాలను వెల్లడించింది. తొలి జాబితాలో భాగంగా ఒక మేయర్, ఐదుగురు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. అనంతపురం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా కోట్ల అజేశ్ బాబు పేరును పార్టీ ఖరారు చేసింది.మున్సిపాలిటీల అభ్యర్థుల విషయానికొస్తే.. యలమంచిలి చైర్‌పర్సన్ అభ్యర్థిగా పిల్ల రామ కుమారి, గూడూరు (కర్నూలు) నుంచి దమ్మం సునీతా బాయి, నెల్లిమర్ల నుంచి మైపాడ ప్రసాద్, గిద్దలూరు నుంచి డాక్టర్ జాడి వెంకట నారాయణ, యర్రగుంట్ల నుంచి గోర్ల మధులత పేర్లను ప్రకటించారు.

బిస్కెట్ల తయారీలో పశువుల దాణా..

మొదటి పేజీ తరువాయి

ఈ తనిఖీల్లో, 'పశువుల దాణాకు మాత్రమే ఉద్దేశించినది' అని స్పష్టంగా రాసి ఉన్న తవుడు బస్తాలను అధికారులు కనుగొన్నారు. మనుషుల వినియోగానికి ఏమాత్రం పనికిరాని ఈ తవుడును, బిస్కెట్లలో ఫైబర్ (పీచుపదార్థం) కోసం ముడిసరుకుగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ ఆరోపణలతో పాటు, సదరు పరిశ్రమలో మరిన్ని లోపాలు ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తమ ప్రకటనలో పేర్కొంది. పరిశ్రమ ప్రాంగణంలో అపరిశుభ్రత, పురుగుల నివారణ చర్యలు చేపట్టకపోవడం, ముడిసరుకుల నిల్వలో నిర్లక్ష్యం, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వంటి అనేక ఉల్లంఘనలను గుర్తించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, కంపెనీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని, తాజాగా క్రిమినల్ చర్యల్లో భాగంగా ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చామని వివరించింది.సాధారణంగా ధాన్యాల పైపొర అయిన తవుడును ఆహారంలో ఫైబర్ కోసం వాడుతుంటారు. అయితే, మనుషుల కోసం వాడే 'ఫుడ్-గ్రేడ్' ముడిపదార్థాలకు, పశువుల దాణాకు నాణ్యత, భద్రతా ప్రమాణాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. పశువుల దాణాగా నిర్దేశించిన పదార్థాలను మనుషుల ఆహారంలో కలపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.ఈ చర్యలు కేవలం ప్రియగోల్డ్ సంస్థకే పరిమితం కాలేదు. ఫుల్ క్రీమ్ మిల్క్ శాంపిల్‌లో డిటర్జెంట్ అవశేషాలు గుర్తించినందుకు 'దొడ్ల డెయిరీ'పై, ఎండు ద్రాక్షలో పురుగుమందులు అవశేషాలు ఉన్నందుకు యూఈఐఆర్ ఆర్గానిక్ ఫుడ్స్‌పై కూడా ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.అయితే, ఏయే ప్రియగోల్డ్ బిస్కెట్ వేరియంట్లలో ఈ ఉల్లంఘనలు జరిగాయి, ఏ బ్యాచ్‌లకు ఇది వర్తిస్తుంది అనే వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించలేదు. అలాగే, దేశవ్యాప్తంగా ఆ బిస్కెట్లను వెనక్కి తీసుకోవాలని (రీకాల్) కూడా ఇప్పటి వరకు ఆదేశాలు జారీ చేయలేదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజా ఆరోపణలపై సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి



పోలీస్ యూనిఫామ్ అనేది బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని, దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీజీపీ నొక్కిచెప్పారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడటం సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేశారు.

తెలంగాణకు నేటి నుంచి వర్ష సూచన..

మొదటి పేజీ తరువాయి



వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు.(అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం

మొదటి పేజీ తరువాయి



దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.


రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని, ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ హింసకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలకు గూండా లైసెన్స్‌లు ఇచ్చి, వారికి అండగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని జగన్ ఆరోపించారు. "రాజకీయ హింసావాదిగా తన చరిత్రను మరోసారి చాటుకుంటూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్‌ను నడిపిస్తున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులు కనీసం నామినేషన్లు కూడా వేయలేని దుస్థితి సృష్టించారు" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. వైసీపీ అభ్యర్థులను పోలీసుల సమక్షంలోనే కత్తులు, కర్రలతో వెంటాడుతున్నారని, నామినేషన్ పత్రాలను లాక్కుని చించివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ అభ్యర్థులను పోలీసులు అక్రమంగా ఎత్తుకెళుతున్నారని, ఇదే చంద్రబాబు మార్కు ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.

తెలంగాణలో తీవ్ర కరవు, 315 మండలాల్లో కరవు ఛాయలు: తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రంలో 315 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు గుర్తింపు
కేంద్రం తక్షణమే సాయం చేయాలని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
రాష్ట్రవ్యాప్తంగా 23 శాతం వర్షపాత లోటు, 13 లక్షల ఎకరాల్లో తగ్గిన సాగు
పంట నష్టపోయిన రైతులకు రూ.1,986 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రతిపాదన
ప్రమాదకరంగా పడిపోయిన జలాశయాల నీటిమట్టాలు



హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గడంతో 315 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని తక్షణమే ఆదుకోవాలని, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్), మధ్యంతర పంట విత్తనాల పంపిణీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ సంక్షోభాన్ని ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. మద్దతు ధరతో మొక్కజొన్న, జొన్న తదితర పంటలను 100 శాతం కొనుగోలు చేయాలని, ధరల మద్దతు పథకం కింద ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. రసాయన ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించడంతో పాటు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అనధికారిక క్యాబినెట్ సమావేశంలోనూ సుదీర్ఘంగా చర్చ జరిగింది. రాష్ట్రంలోని 315 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నాయని, వాటిలో 101 మండలాల్లో తీవ్ర కరవు, 214 మండలాల్లో ఓ మోస్తరు కరవు నెలకొందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు రూ. 1,986.89 కోట్లతో కూడిన సహాయ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.గణాంకాల ప్రకారం, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య రాష్ట్రంలో సాధారణంగా 740.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. అక్టోబర్ 15 నాటికి ఈ వర్షపాత లోటు 23 శాతానికి చేరింది. దీని ప్రభావంతో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం 13.22 లక్షల ఎకరాలు తగ్గి, 126.06 లక్షల ఎకరాలకు పరిమితమైంది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 3.58 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.మరోవైపు, రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. 466 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 209.45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటి విడుదలను పరిమితం చేయాలని అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. కరవును అధికారికంగా ప్రకటించి, కేంద్రం నుంచి గరిష్ఠంగా సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను సిద్ధం చేస్తోంది.

గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా.. కానీ నీళ్ల కోసం యుద్ధమే




ఏదుల నుంచి డిండికి నీటిని తరలించడాన్ని అంగీకరించేది లేదన్న అనిరుధ్ రెడ్డి
పాలమూరు నీళ్ల కోసం గురువునైనా ఎదిరిస్తానని వ్యాఖ్య
తనకు పాలమూరు ప్రయోజనాలే ముఖ్యమన్న అనిరుధ్

హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురువైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కుంటానని... కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువుతోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు. జడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయింపుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, దిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యాయని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు.ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం: మధు యాష్కీ

మోదీ ప్రభుత్వం 13 కోట్ల ఓట్లను తొలగించిందన్న మధు యాష్కీ
'సర్' ప్రక్రియ ద్వారా ఈ తొలగింపు జరిగిందని వెల్లడి
రాజ్యాంగ పరిరక్షణ కోసమే తమ పోరాటమని స్పష్టీకరణ



హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ూ×=) పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు.అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

దాండియా సంబరాల్లో అపశృతి: విద్యార్థిని దుర్మరణం.. ఐదుగురి పరిస్థితి విషమం



ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ దాండియా వేడుకల్లో భారీ ప్రమాదం
లైటింగ్ స్టాండ్ విద్యార్థులపై కూలడంతో వనపర్తికి చెందిన సోనీ అనే విద్యార్థిని మృతి
సుమారు 25 మంది విద్యార్థులకు గాయాలు.. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం
ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలినట్లు ప్రాథమిక అంచనా
ప్రమాదంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ ప్రాంతంలో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాలేజీలో నిర్వహిస్తున్న 'సంగమం-2026' టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన దాండియా వేడుకల్లో విషాదం నిండింది. వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ ఇనుప విద్యుత్ దీపాల స్టాండ్) ఒక్కసారిగా విద్యార్థులపై కుప్పకూలింది.ఈ ప్రమాదంలో వనపర్తి జిల్లాకు చెందిన బీటెక్ విద్యార్థిని సోనీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమెతో పాటు మరో 25 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో మృతురాలి సోదరితో సహా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితులను ఎల్‌బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి, అలాగే ఆదిభట్లలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.భారీ ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. స్టాండ్ కూలిన సమయంలో మంటలు కూడా చెలరేగడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

ఆర్టీసీలో గెలిచినా దక్కని గుర్తింపు.. సర్టిఫికెట్ కోసం జేఏసీ డిమాండ్

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల గెలుపు సర్టిఫికెట్‌పై వివాదం
ధ్రువపత్రం జారీలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని జేఏసీ విమర్శ
ఎన్నికల మొదట్నుంచీ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణ
వెంటనే జోక్యం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన తమకు ధ్రువీకరణ పత్రం (విక్టరీ సర్టిఫికెట్) అందజేయడంలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని టీజీఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపించింది. ఎన్నికల్లో గెలుపొందిన తమకు వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నేతలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)లతో కూడిన జేఏసీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి అనేక రోజులు గడుస్తున్నా కార్మిక శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా అనవసరంగా ఆలస్యం చేస్తున్నారని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే కార్మిక శాఖ అధికారులు తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని జేఏసీ నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. కార్మిక శాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగానే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని నేతలు స్పష్టం చేశారు.



తిరుమల అప్‌డేట్..సర్వదర్శనానికి ఎంత సమయం పడుతుందంటే..!



నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు

శుక్రవారం రూ.2.96 కోట్లకు చేరిన హుండీ ఆదాయం

హనుమంత, గజ వాహనాలపై మలయప్పస్వామి ఊరేగింపు

అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం ఉదయం నాటికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. దీంతో స్వామివారి సర్వదర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు.ఉదయం 8 గంటల తర్వాత క్యూ లైన్లలోకి వచ్చే భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 12 గంటల సమయం పడుతుండగా, రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతోంది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో తిరుమల క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది.శుక్రవారం ఒక్కరోజే మొత్తం 77,759 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,977 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఒక్కరోజే హుండీ ద్వారా శ్రీవారికి రూ. 2.96 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం మలయప్పస్వామి హనుమంత వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. నేటి రాత్రి 7 గంటలకు గజ వాహన సేవ వైభవంగా జరగనుంది. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులు తమ ప్రయాణాన్ని తదనుగుణంగా ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



పండుగ పూట ప్రజలకు ఊరట..

దసరా సెలవుల్లో కూల్చివేతలకు పాల్పడవద్దన్న హైకోర్టు

ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉన్న భూములకు వర్తింపు

అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచన

ఖమ్మం జిల్లా మహిళ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉత్తర్వులు

అక్టోబర్ 25 వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టీకరణ

హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం):

దసరా పండుగ సెలవుల నేపథ్యంలో తెలంగాణలో ఎటువంటి కూల్చివేతలు చేపట్టవద్దని, ఆస్తులను ఖాళీ చేయించే చర్యలకు దిగవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 17 నుంచి 25వ తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వం, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉన్న భూములు, ఆస్తుల విషయంలో ఈ ఆదేశాలు వర్తిస్తాయని పేర్కొంది.ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి తగిన ఆదేశాలు జారీ చేయాలని రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, వివాదాస్పద ఆస్తుల విషయంలో ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు చట్టప్రకారం నోటీసులు జారీ చేసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని కోర్టు స్పష్టం చేసింది.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామానికి చెందిన శీలం లీలావతి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రావణ కుమార్ ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. సర్వే నెం. 71/4లో ఉన్న తన 1.20 ఎకరాల భూమిలోని పశువుల పాకను ఖాళీ చేయించేందుకు అధికారులు యత్నిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కోర్టు, సదరు ఆస్తి విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందిఅదే సమయంలో, పండుగ సెలవుల కాలంలోనూ రెవెన్యూ అధికారులు ఇటువంటి కూల్చివేతలకు పాల్పడుతున్నారని బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వర్తించేలా విస్తృత ఆదేశాలు జారీ చేసింది.



ఢిల్లీ నిరసనల వెనుక పెద్ద స్కెచ్: బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

ఢిల్లీ ఓటర్ల జాబితా నిరసనలపై బీజేపీ ఎంపీ కొండా సంచలన వ్యాఖ్యలు

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యతో వివాదాన్ని ముడిపెట్టిన వైనం

ప్రధాని మోదీకి వ్యతిరేకంగా 'రెజీమ్ ఛేంజ్' కుట్ర జరుగుతోందని ఆరోపణ

ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే గతంలో చొరబాట్లను ప్రోత్సహించారన్న ఎంపీ

విపక్షాల ఏకైక అజెండా ప్రధాని మోదీని ఓడించడమేనని విమర్శ

హైదరాబాద్, అక్టోబర్17(సామాన్యుడి అస్త్రం)

ఢిల్లీలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు (ఎస్ఐఆర్) వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల వెనుక భారీ కుట్ర దాగి ఉందని తెలంగాణ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు భారత్-బంగ్లాదేశ్ మధ్య దశాబ్దాలుగా నలిగిన సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యకు, ప్రస్తుత ఆందోళనలకు సంబంధం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీని గద్దె దించాలనే ఏకైక లక్ష్యంతో విపక్షాలు, కొన్ని విదేశీ శక్తులు కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఈ అంశంపై ఆయన విడుదల చేసిన ఒక వీడియో ప్రస్తుతం విస్తృతంగా ప్రచారంలో ఉంది. 2015కు ముందు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రపంచంలోనే అత్యంత విచిత్రంగా ఉండేదని విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. "బంగ్లాదేశ్‌లో భారత్‌కు చెందిన 111 ఎన్‌క్లేవ్‌లు (చిన్న భూభాగాలు), భారత్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన 51 ఎన్‌క్లేవ్‌లు ఉండేవి. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు సరైన గుర్తింపు, పౌరసత్వం, ప్రభుత్వ సేవలు అందేవి కావు" అని ఆయన గుర్తుచేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం 2015లో



చారిత్రక భూ సరిహద్దు ఒప్పందం ద్వారా ఈ సమస్యను పరిష్కరించిందని తెలిపారు.అలాంటి అసంబద్ధమైన సరిహద్దుల వల్ల అక్రమ వలసలు పెరిగిపోయాయని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు దీనిని ప్రోత్సహించాయని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, అస్సోంలో కాంగ్రెస్ పార్టీలు ఈ వలసలను ప్రోత్సహించాయని, దాని ప్రభావం హైదరాబాద్, ఢిల్లీ, బీహార్, ఒడిశా వరకు పాకిందని అన్నారు. ఇప్పుడు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేస్తుంటే, అదే శక్తులు వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు.

హైదరాబాద్‌లో ఆర్థోపెడిక్ ట్రామా సమ్మిట్



సదసుకు వెయ్యి మందికి పైగా వైద్య నిపుణుల హాజరు

ఎముకల విరుగుళ్లు, సంక్లిష్ట గాయాల చికిత్సపై విస్తృత చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

రోడ్డు ప్రమాదాలు, ఎత్తు నుంచి పడిపోవడం వంటి ఘటనల్లో సంభవించే ఎముకల విరుగుళ్లు, సంక్లిష్ట కీళ్ల గాయాలకు మెరుగైన చికిత్స అందించడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్థోపెడిక్ ట్రామా వైద్యరంగంలోవస్తున్న నూతన పరిణామాలు, అధునాతన శస్త్రచికిత్స పద్ధతులు, రోబోటిక్ సాంకేతికతపై చర్చించేందుకు హైదరాబాద్ వేదికగా ఆర్థోపెడిక్ ట్రామా సమ్మిట్ 2026 అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు.ఈ సదస్సులో 1,000 మందికి పైగా ప్రతినిధులు, 120 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహణ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కాశా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర తీవ్ర గాయాల కారణంగా ఎముకలు విరగడం, కీళ్లకు నష్టం కలగడం, కంటిభాగంలోని ఎముకలకు గాయాలు కావడం, ఒకేసారి పలు ఎముకలు విరగడం వంటి సమస్యలకు చికిత్స అందించడం వైద్యులకు సవాలుగా మారుతోంది.ఇలాంటి సందర్భాల్లో సరైన వైద్య నిర్ణయాలు తీసుకోవడంతో పాటు అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాలు, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికత, నావిగేషన్ వ్యవస్థలు, రోబోటిక్ పరిజ్ఞానం అవసరమవుతున్నాయి. తాజా వైద్య విధానాలపై నిరంతర శిక్షణ పొందడం ద్వారా చికిత్సా ప్రమాణాలను మెరుగుపరచవచ్చనే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.సాంప్రదాయ ఆర్థోపెడిక్ ట్రామా చికిత్సా విధానాలకు, ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందుతున్న చికిత్సా పద్ధతులకు మధ్య సమన్వయం పెంపొందించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. . వైద్యులు తమ అనుభవాలను పంచుకోవడం, సంక్లిష్ట కేసులపై చర్చించడం, కొత్త చికిత్సా విధానాలను నేర్చుకోవడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రోత్సహించనున్నారన్నారు.ఈ సదస్సులో బ్రిటన్, ఇజ్రాయెల్, థాయ్లాండ్, దక్షిణ కొరియా దేశాలకు చెందిన నలుగురు అంతర్జాతీయ వైద్య నిపుణులతో పాటు దేశంలోని 75 మందికి పైగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొన్నారు. భారత ఆర్థోపెడిక్ వైద్యరంగంలో విశేష సేవలందించిన ముంబయికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ డీడీ తన్నాను ఈ సదస్సులో గౌరవించారు.ఏఓ ట్రామా ఆసియా పసిఫిక్ ఛైర్ డాక్టర్ మందీప్ ధిల్లాన్ ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. కాగా వైద్య పరిశోధనలు, విద్యాపరమైన ప్రతిభను ప్రోత్సహించేందుకు 'ఓటీఎస్ పినాకిల్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సు నిర్వహణ అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ కాశా, డాక్టర్ అశోక్ గవాస్కర్, డాక్టర్ ప్రణవ్షా, డాక్టర్ అతుల్ పాటి ల్, డా. ప్రదీప్ నేమాడే, డా. అభయ్ ఎల్హెన్స్, డా. అశోక్ రాజు జి. వ్యవహరించారు.

రెండు ఎమ్మెల్సీలనూ గెలవాలి



పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 17

(సామాన్యుడి అస్త్రం)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లోనూ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమా యత్తం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. గతంలో హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని దివంగత నేత వీ రామారావు పలుమార్లు గెలుచుకున్నారని, ఇతర స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు.అభ్యర్థులు ఎవరనే దానితో సంబంధం లేకుండా, పార్టీ గెలుపే ధ్యేయంగా సమష్టిగా పనిచేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాం చందర్‌రావు అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) పై సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు ఏవీఎన్‌రెడ్డి, మల్క కొమురయ్యతో పాటు రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలు, ఇన్ ఛార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిస్తే రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ ఆ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలి పారు. ఓటర్ల నమో దు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని నేతలకు సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడితో పాటు వారి కుటుంబ స భ్యులు, బంధుమిత్రులకు ఓటరు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారువిద్యావంతులను ఓటర్లుగా నమోదు చేయించడంతో పాటు, పోలింగ్ రోజున వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. సమాజంలో బీజేపీ పట్ల విద్యావంతులు, గ్రాడ్యుయేట్లలో బలమైన సానుకూలత ఉందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో దేశ ప్రతిష్టను దిగజార్చేలా సాగుతున్న 'ఓట్ చోరీ' ప్రచారం వెనుక విదేశీ శక్తుల ప్రమే యం దాగి ఉందని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ నేతలు, కార్యకర్తలు అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకోవాలని కోరారు.

కావ్య-అనిరుధ్ వివాహ రిసెప్షన్.. చంద్రబాబు, లోకేశ్ లను ఆహ్వానించిన మారన్ దంపతులు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ భేటీ
కుమార్తె కావ్య-అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాల్సిందిగా ఆహ్వానం
మంత్రి నారా లోకేశ్ ను కూడా కలిసి ఆహ్వాన పత్రిక అందజేత
నవంబరు 21న చెన్నైలో రిసెప్షన్
వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ ప్రచారం



అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

ప్రముఖ పారిశ్రామికవేత్త, సన్ టీవీ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ తన అర్ధాంగి కావేరి కళానిధితో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమ కుమార్తె కావ్య మారన్, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ల వివాహ రిసెప్షన్‌కు హాజరు కావాల్సిందిగా వారు ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెన్నైలో నవంబరు 21న జరగనున్న వివాహ రిసెప్షన్ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కళానిధి మారన్ దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయంగా అందజేశారు. ఈ భేటీ ఆద్యంతం స్నేహపూర్వక వాతావరణంలో సాగిందిఅనంతరం, కళానిధి మారన్ దంపతులు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కూడా కలిశారు. ఆయనకు కూడా తమ కుమార్తె వివాహ రిసెప్షన్ ఆహ్వాన పత్రికను అందించి, వేడుకకు రావాల్సిందిగా కోరారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల మధ్య ఈ ఆత్మీయ కలయిక ప్రాధాన్యత సంతరించుకుంది.కాగా, అనిరుధ్-కావ్యాల వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి



పుంగనూరు ఘటనపై వైసీపీని టార్గెట్ చేసిన టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ
కుట్ర ప్రకారమే దాడులు చేసి నామినేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపణ
టెర్రర్ చట్టం కింద కేసులు పెట్టాలని డిమాండ్

అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన హింసపై టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ తీవ్రస్థాయిలో స్పందించారు. దాడులు, బెదిరింపులతో నామినేషన్ల ప్రక్రియను అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఏకగ్రీవాలను నిరోధించేందుకు హింసను ఆశ్రయించడం వైసీపీకి అలవాటేనని, పుంగనూరులో అదే పునరావృతం చేశారని విమర్శించారు.ఒక్క నామినేషన్ కోసం వందలాది మంది ఎందుకు వచ్చారని బొండా ఉమ ప్రశ్నించారు. కార్లలో కత్తులు, కర్రలు, రాళ్లు తీసుకువచ్చి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి హింసనే నమ్ముకున్నారని, కూటమి ప్రభుత్వంలోనూ తమ దాడులు కొనసాగుతాయనే సందేశం పంపారని ధ్వజమెత్తారు. మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై టెర్రర్ చట్టం (టాడా) కింద కేసులు నమోదు చేయాలని కోరారు.బెదిరింపులకు పాల్పడే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఉమ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, పుంగనూరులో నామినేషన్ కేంద్రం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ మిథున్ రెడ్డి భారీ కాన్వాయ్‌తో రావడమే ఘర్షణలకు కారణమైందని పోలీసు వర్గాలు అధికారికంగా తెలిపిన విషయం తెలిసిందే. అయితే, తమ అభ్యర్థులు నామినేషన్ వేయకుండా టీడీపీనే కుట్రపూరితంగా దాడి చేసిందని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ ఘటనలపై ఇరు పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి.ఎ

జగన్ ఒక 'అరుదైన పీస్'..


కేసులు తేలేవరకు రాజకీయాలకు దూరం ఉండాలి: సోమిరెడ్డి
ఏ నాయకుడిపై లేనన్ని కేసులు జగన్ పై ఉన్నాయన్న సోమిరెడ్డి
తిరుమల ప్రసాదం కోసం కల్తీ నెయ్యి వాడారని మండిపాటు
అద్వానీని జగన్ ఆదర్శంగా తీసుకోవాలని హితవు



అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లోనే జగన్ ఒక అరుదైన పీస్ అని వ్యాఖ్యానించారు. ఆయనపై నమోదైన కేసులు తేలేంత వరకు రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దేశంలో ఏ ఇతర రాజకీయ నాయకుడిపై లేనన్ని సీబీఐ, ఈడీ కేసులు జగన్‌పై ఉన్నాయని సోమిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రసాదం కోసం కల్తీ నెయ్యి వాడారని... అది పెద్ద పాపమని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ దర్యాప్తులో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కేసుల్లో సీబీఐ కోర్టు రోజువారీ విచారణ ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు.తండ్రి అధికారాన్ని దుర్వినియోగం చేసి రూ. 43,000 కోట్లు అక్రమంగా సంపాదించారనే ఆరోపణలు, కల్తీ నెయ్యి కేసులో రూ. 130 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో రూ. 40 కోట్ల కోణంపై ఈడీ దర్యాప్తు వంటి అంశాలను సోమిరెడ్డి గుర్తుచేశారు. అంతేకాకుండా, రూ. 3,500 కోట్ల నకిలీ మద్యం కుంభకోణం వల్ల 30,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు.బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ, తనపై ఆరోపణలు వచ్చినప్పుడు కేసు తేలే వరకు పార్లమెంటు పదవికి రాజీనామా చేశారని సోమిరెడ్డి ఉదహరించారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే, అదే విధంగా విచారణ ముగిసేంత వరకు రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. కేసుల్లో వందలాది మంది సాక్షులు ఉన్నందున జగన్ రోజూ కోర్టుకు హాజరు కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత




పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత
వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట
జనాన్ని చెదరగొట్టేందుకు గాల్లోకి పోలీసుల కాల్పులు
ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం
ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి

అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో ఒక్కసారిగా కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది.పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది. ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

దసరా రద్దీ: విజయవాడ హైవేపై కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్





దసరా పండుగ నేపథ్యంలో
హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ
యాదాద్రి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు అదనపు అడ్డంకి
రద్దీని తగ్గించేందుకు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లింపు

అమరావతి, అక్టోబర్ 17(సామాన్యుడి అస్త్రం)

దసరా పండుగ పురస్కరించుకుని హైదరాబాద్ నగరవాసులు భారీ సంఖ్యలో సొంతూళ్లకు పయనమవడంతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం నుంచి వాహనాలు పోటెత్తాయి. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.పండుగ సెలవుల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నుంచే ప్రయాణాలు ప్రారంభం కాగా, శనివారం ఉదయానికి రద్దీ మరింత తీవ్రమైంది. విజయవాడ వైపు వెళ్లే వాహనాలతో టోల్‌ప్లాజా పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. సాధారణ రోజుల్లో కొద్ది నిమిషాల్లోనే దాటాల్సిన టోల్‌గేట్‌ను దాటేందుకు గంటల సమయం పడుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మరోవైపు, ఇదే మార్గంలోని చౌటుప్పల్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతుండటం ట్రాఫిక్‌కు అదనపు ఆటంకంగా మారింది. నిర్మాణ పనుల కారణంగా వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదుగా నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో, ఇది వాహనాలు నిలిచిపోవడానికి మరో ప్రధాన కారణంగా నిలుస్తోంది.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు రంగంలోకి దిగి, టోల్‌ప్లాజా వద్ద రద్దీని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని మోహరించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసే క్రమంలో కొన్ని వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లిస్తున్నారు. అయినప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో రాకపోకలు నెమ్మదిగానే సాగుతున్నాయి. పండుగ ప్రయాణాలు పూర్తయ్యే వరకూ ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

భారీ సాయం కోసం భారత్‌కు నేపాల్..

బాలేంద్ర షా నవంబరు 22 లేదా 23న భారత్‌కు వచ్చే అవకాశం
పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం కోరుతున్న నేపాల్
సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు
మూడు కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి కోరుతున్న నేపాల్
మూడు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం



న్యూఢిల్లీ,అక్టోబర్17,(సామాన్యుడి అస్త్రం)

నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. నవంబరు 22 లేదా 23 తేదీన ఆయన న్యూఢిల్లీకి వచ్చే అవకాశముంది. ఈ పర్యటనలో భారత్ నుంచి భారీ ఆర్థిక సాయం పొందడమే ప్రధాన లక్ష్యంగా నేపాల్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో పాటు సరిహద్దు వివాదాలు, వాణిజ్యం, విమాన మార్గాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించాలని భావిస్తోంది.ఆగస్టు 26న నేపాల్‌లో వచ్చిన భారీ వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దాదాపు 1,500 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 5,000 మందికి పైగా ఆచూకీ తెలియడం లేదు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణ పనుల కోసం భారత్ నుంచి భారీ సాయాన్ని నేపాల్ కోరుతోంది. తక్కువ షరతులతో నిధులు అందించాలని ఆశిస్తోంది.లిపులేఖ్, కాలాపానీ, లింపియధురా ప్రాంతాలపై కొనసాగుతున్న వివాదాన్ని కూడా నేపాల్ ప్రస్తావించనున్నట్లు సమాచారం. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ముందుగానే సమీక్షించాలని కోరుతోంది. భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ధ్రువీకరణ నిబంధనల వల్ల తమ దేశ ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతోంది.ప్రస్తుతం నేపాల్‌కు వచ్చే అంతర్జాతీయ విమానాల్లో ఎక్కువ శాతం సిమరా మార్గం మీదుగానే ప్రవేశిస్తున్నాయి. దీంతో రద్దీ పెరుగుతోంది. జనక్‌పుర్, భైరహవా, నేపాల్‌గంజ్ మీదుగా కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి ఇవ్వాలని నేపాల్ కోరుతోంది. భద్రతా కారణాలతో భారత్ ఈ ప్రతిపాదనపై ఆచితూచి వ్యవహరిస్తోంది.750 మెగావాట్ల వెస్ట్ సేతి, 480 మెగావాట్ల ఫుకోట్ కర్ణాలి, 450 మెగావాట్ల సేతి రివర్-6 ప్రాజెక్టులపై చర్చించే అవకాశముంది. భారత్ సాయంతో నిర్మించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ పర్యటనలో ప్రారంభించనున్నారు. వరదల తర్వాత పునరుద్ధరణ పనులకు భారత్ గ్రాంట్లు, రాయితీ రుణాలు అందించాలని నేపాల్ కోరుతోంది.

పిల్లలకూ ఇంటర్నెట్ ప్రాథమిక హక్కు..



పిల్లలకూ ఇంటర్నెట్ వినియోగ హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టీకరణ
ఆర్టికల్ 21, 19(1)(ఘ) కింద ప్రాథమిక హక్కుల రక్షణ ఉంటుందని వ్యాఖ్య
పిల్లలను ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరం చేయడాన్ని వ్యతిరేకించిన ధర్మాసనం
తల్లిదండ్రుల పర్యవేక్షణ, చైల్డ్ మోడ్ వంటి భద్రతా చర్యలకు సూచన
పిల్లల ఖాతాలను ప్రైవేట్‌గా ఉంచే అవకాశాన్ని ప్రస్తావించిన కోర్టు

న్యూఢిల్లీ,అక్టోబర్17,(సామాన్యుడి అస్త్రం)

పిల్లలకు ఇంటర్నెట్ అందుబాటును పూర్తిగా నిరాకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇంటర్నెట్‌ను వినియోగించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19(1)(ఘ) కింద ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉందని పేర్కొంది. పిల్లల భద్రత పేరుతో వారిని పూర్తిగా ఇంటర్నెట్‌కు దూరం చేయడం సరికాదని తెలిపింది. పిల్లల రక్షణకు, వారి స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం లేదని, రెండింటినీ కాపాడాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.సోషల్ మీడియా వేదికలు, ఇతర ఆన్‌లైన్ సేవల్లో పిల్లలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసే క్రమంలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్‌లో భావప్రకటనా స్వేచ్ఛతో పాటు సమాచారాన్ని తెలుసుకునే, పొందే, ఇతరులతో పంచుకునే హక్కు కూడా ఇమిడి ఉందని వివరించింది. ఇంటర్నెట్ అనేది ఆలోచనలు, సృజనాత్మకత, సమాచార మార్పిడికి వేదిక అని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు విద్య, సమాచారాన్ని పొందేందుకు ఇంటర్నెట్ ఒక్కటే ప్రధాన మార్గంగా ఉంటోందని తెలిపింది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇతరులతో పరిచయాలు పెంచుకోవడానికి, తమలాంటి పరిస్థితుల్లో ఉన్నవారితో అనుసంధానం కావడానికి కూడా ఆన్‌లైన్ వేదికలు ఉపయోగపడతాయని వివరించింది.ప్రస్తుతం ఇంటర్నెట్ పిల్లలకు పూర్తిగా సురక్షితమైన వేదిక కాదని అంగీకరించిన కోర్టు.. ఆ కారణంతో వారిని పూర్తిగా దూరం పెట్టడం పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పిల్లలు ఇంటర్నెట్ వాడకూడదని నిబంధనలు విధించినంత మాత్రాన వారు దాని వినియోగాన్ని ఆపరని, నియంత్రణ లేని వెబ్‌సైట్లు, వేదికలకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆన్‌లైన్‌లో ప్రలోభాలకు గురైన, బెదిరింపులు ఎదుర్కొంటున్న లేదా వేధింపులకు గురైన పిల్లలు ఇంటర్నెట్ వాడినందుకు తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో జరిగిన విషయాన్ని చెప్పకుండా ఉండొచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల ఇంటర్నెట్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించడం తగిన చర్య కాదని పేర్కొంది.పిల్లల వయసుకు తగిన భద్రతా చర్యలను కోర్టు వ్యతిరేకించలేదు. తల్లిదండ్రుల అనుమతి, మార్గదర్శకత్వం, పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పిల్లల ఖాతాలకు ప్రత్యేకంగా 'చైల్డ్ మోడ్' తీసుకురావడం, ఖాతాలను ముందుగానే ప్రైవేట్‌గా ఉంచడం, తెలియని పెద్దల నుంచి వచ్చే సందేశాలు, పరిచయాలను పరిమితం చేయడం, పిల్లలకు చూపించే ప్రకటనలు, కంటెంట్‌పై నియంత్రణ విధించడం వంటి చర్యలను ప్రస్తావించింది. వీటి అమలుపై తగిన విధానాలను రూపొందించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి వదిలేసింది. పిల్లలకు హానికరమైన అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్ల వంటి నిర్దిష్ట సేవలపై ఆంక్షలు విధించేందుకు ఈ వ్యాఖ్యలు అడ్డంకి కాదని స్పష్టం చేసింది.ఇదే సమయంలో ఆన్‌లైన్ వేదికల్లో పిల్లలపై లైంగిక దోపిడీకి సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ డేటాబేస్ ఏర్పాటు సహా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఘోర బస్సు ప్రమాదం..
లోయలో పడిన వాహనం, 8 మంది మృతి!

రాజస్థాన్‌లో బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి
మృతుల్లో ఐదుగురు మహిళలు, మరో 17 మందికి గాయాలు
భోపాల్ నుంచి ఖాటూ శ్యామ్‌కు వెళ్తుండగా ప్రమాదం
డ్రైవర్ నిద్ర మత్తుతో బస్సు అదుపు తప్పినట్లు ప్రాథమిక సమాచారం
క్షతగాత్రులకు కోటాలోని రెండు ఆసుపత్రుల్లో చికిత్స

న్యూఢిల్లీ,అక్టోబర్17,(సామాన్యుడి అస్త్రం)

ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం



చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 17 మంది గాయపడ్డారు. రాజస్థాన్‌లోని కోటా సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది.పోలీసుల సమాచారం ప్రకారం.. బస్సులో 27 మంది ప్రయాణిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి రాజస్థాన్‌లోని ఖాటూ శ్యామ్ ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. డ్రైవర్ నిద్ర మత్తు వల్లే బస్సు అదుపు తప్పింది. రక్షణ కంచెను ఢీకొట్టి లోయలో పడిపోయింది.ఈ ప్రమాదంలో మరణించిన ఎనిమిది మందిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో గాయపడిన 17 మందిని కోటాలోని ఎంబీఎస్ ఆసుపత్రి, న్యూ మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఎవరి పరిస్థితీ విషమంగా లేదని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం ఉదయం 8 గంటల సమయంలో అందినట్లు వెల్లడించారు.కోటా జిల్లా కలెక్టర్ పీయూష్ సమారియా, ఐజీ హరేంద్ర మహావర్ ఎంబీఎస్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అందుబాటులో ఉన్న నాలుగు అంబులెన్సులనూ ప్రమాద స్థలానికి పంపించారు. క్షతగాత్రులను వీలైనంత త్వరగా ఆసుపత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపర్లే కావాలి..



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రద్దు చేయాలని తీర్మానం
ఎన్నికల అవకతవకలపై రాష్ట్రపతికి ఫిర్యాదుకు నిర్ణయం
కాంగ్రెస్, టీవీకే పార్టీలది ద్వంద్వ వైఖరి అంటూ డీఎంకే విమర్శలు

న్యూఢిల్లీ,అక్టోబర్17,(సామాన్యుడి అస్త్రం)

డీఎంకే పార్టీ కేంద్ర ఎన్నికల సంఘంపై, ఎన్నికల ప్రక్రియపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్ల విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కూడా పట్టుబట్టారు.ఈరోజు ఉదయం 11 గంటలకు చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన పార్టీ పార్లమెంటరీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం నాలుగు కీలక తీర్మానాలను ఆమోదించారు. వీటిలో ప్రధానంగా ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించారు.ఆమోదించిన తీర్మానాల్లో మొదటిది.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపు గురించే ఉంది. ఎన్నికల నిర్వహణలో ఆయన వైఫల్యం చెందారని ఆరోపిస్తూ ఈ డిమాండ్ చేశారు. అయితే, ఏ కారణాలతో ఆయన్ను తొలగించాలని కోరుతున్నారో లేదా ఎలాంటి నిర్దిష్ట అవకతవకలు జరిగాయో పార్టీ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టంగా పేర్కొనలేదు. ఈ అంశాలపై రాష్ట్రపతికి సమర్పించే వినతిపత్రంలో పూర్తి వివరాలు పొందుపరచనున్నట్లు తెలుస్తోంది.రెండో తీర్మానంలో.. విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్న నిరసనలకు డీఎంకే తన మద్దతు ప్రకటించింది. అయితే, ఏ విద్యార్థి సంఘాలు, ఏ డిమాండ్లతో ఆందోళనలు చేస్తున్నాయో ఆ తీర్మానంలో వెల్లడించలేదు. ఇక మూడో తీర్మానంలో.. కాంగ్రెస్, అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీల ద్వంద్వ వైఖరిని డీఎంకే ఖండించింది. ఏయే అంశాల్లో ఈ పార్టీలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయో కూడా ప్రకటనలో వివరించలేదు. నాలుగో తీర్మానం ద్వారా తమ డిమాండ్లను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల ప్రక్రియలో సంస్కరణలు తీసుకురావాలని కోరాలని పునరుద్ఘాటించారు. ఈ నిర్ణయాలతో డీఎంకే ఎన్నికల సంఘంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది.

డబ్బు సంపాదిస్తున్నారు సరే.. ఆర్థికంగా ఎంత తెలివైనవారు? ఈ 10 ప్రశ్నలకు జవాబివ్వండి!

నెలవారీ ఆదాయం, ఖర్చుల లెక్కలు తెలుసుకోవాలి
ద్రవ్యోల్బణం, చక్రవడ్డీ ప్రభావం అర్థం చేసుకోవాలి
పొదుపు, పెట్టుబడి మధ్య తేడా గుర్తించాలి
పెట్టుబడుల నష్టభయాలను ముందే అంచనా వేయాలి
రుణాలు, క్రెడిట్ కార్డు ఛార్జీలు తెలుసుకోవాలి

డబ్బు సంపాదించడం ఒక ఎత్తు.. దాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేయడం, పొదుపు చేయడం, పెట్టుబడి పెట్టడం మరో ఎత్తు. షేర్లు కొంటున్నాం, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్నాం కదా అంటే ఆర్థిక పరిజ్ఞానం ఉన్నట్లు కాదు. మన ఆదాయం, ఖర్చులు, అప్పులు, పన్నులు, పెట్టుబడులపై అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా సరైన నిర్ణయాలు తీసుకోగలం. మరి మీకు ఆర్థిక అంశాలపై ఎంత అవగాహన ఉంది? ఈ 10 ప్రశ్నలతో మీకు మీరే పరీక్ష పెట్టుకోండి.

1. మీ డబ్బు ఎక్కడ ఖర్చవుతోంది?

నెలవారీ ఆదాయం ఎంత? నిత్యావసరాలు, ఇతర ఖర్చులు, అప్పుల చెల్లింపులకు ఎంత వెచ్చిస్తున్నారు? ఎంత పొదుపు చేస్తున్నారు? ఈ లెక్కలు మీకు స్పష్టంగా తెలియాలి. నెలవారీ ఆదాయం, ఖర్చులను రాసుకోవడం ద్వారా అనవసర వ్యయాలను తగ్గించుకోవచ్చు.

2. ద్రవ్యోల్బణం, చక్రవడ్డీ తెలుసా?

ఏటా ద్రవ్యోల్బణం 5 శాతం ఉంటే.. ఈరోజు రూ.లక్షతో కొనగలిగే వస్తువులకు పదేళ్ల తర్వాత సుమారు రూ.1.63 లక్షలు అవసరమవుతాయి. అందుకే పొదుపు చేస్తే సరిపోదు.. డబ్బు విలువ తగ్గకుండా చూసుకోవాలి. చక్రవడ్డీతో పెట్టుబడులపై రాబడులు పెరిగే అవకాశం ఉంటుంది. అదే అప్పుల విషయంలో వడ్డీపై వడ్డీ భారాన్ని పెంచుతుంది.

3. పొదుపు, పెట్టుబడి మధ్య తేడా తెలుసా?

అత్యవసరాలు, సమీప భవిష్యత్తు అవసరాల కోసం డబ్బును దాచుకోవడం పొదుపు. భవిష్యత్తులో రాబడి ఆశిస్తూ ఆస్తుల్లో డబ్బు పెట్టడం పెట్టుబడి. అయితే పెట్టుబడుల్లో నష్టభయం కూడా ఉంటుంది. ఆదాయం పెంచుకోవడంతో పాటు ఖర్చులను నియంత్రించి, లక్ష్యాలకు అనుగుణంగా డబ్బును వినియోగించాలి.

4. పెట్టుబడుల్లో నష్టభయం తెలుసా?

షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో రాబడులు స్థిరంగా ఉండవు. పెట్టుబడి

బీపీ, షుగర్, కిడ్నీ వ్యాధులకు ఇంటిగ్రేటెడ్ ట్రీట్‌మెంట్



బీపీ, షుగర్, కిడ్నీ సమస్యలకు వేర్వేరుగా కాకుండా ఉమ్మడి చికిత్స

'కార్డియోవాస్కులర్-కిడ్నీ-మెటబాలిక్ సిండ్రోమ్'గా గుర్తింపు

దేశవ్యాప్తంగా 50 మంది వైద్య నిపుణులు రూపొందించిన 'వారణాసి డిక్లరేషన్ 2026'

భారతీయుల శరీర తత్వానికి అనుగుణంగా కొత్త వైద్య ప్రమాణాలు ప్రతిపాదన

కీలక ఔషధాలను నిత్యావసర జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), కిడ్నీ జబ్బులు... ఈ మూడింటినీ వేర్వేరు సమస్యలుగా చూస్తూ, వేర్వేరు వైద్యులతో చికిత్స చేయించుకోవడం ప్రమాదకరమని భారత వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మూడు వ్యాధులను కలిపి ఒకే సిండ్రోమ్‌గా పరిగణించి, సమగ్ర చికిత్స అందించాలని సూచిస్తున్నారు. ఈ మేరకు దేశంలోని వివిధ విభాగాలకు చెందిన 50 మంది ప్రముఖ వైద్యులు రూపొందించిన 'వారణాసి డిక్లరేషన్ 2026' పేరుతో ఒక విధాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ ప్రతిపాదనలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తూ, ప్రతిష్ఠాత్మక వైద్య జర్నల్ 'ది లాన్సెట్ రీజినల్ హెల్త్ - సౌత్‌ఈస్ట్ ఆసియా'లో ఇది ప్రచురితమైంది.

సమగ్ర చికిత్స ఎందుకు అవసరం?

ప్రస్తుతం మన దేశంలో బీపీకి జనరల్ ఫిజీషియన్, షుగర్‌కు ఎండోక్రైనాలజిస్ట్, కిడ్నీ సమస్యలకు నెఫ్రాలజిస్ట్ వద్దకు వెళ్లే విధానం అమల్లో ఉంది. అయితే బీపీ, షుగర్, కిడ్నీ సమస్యలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, వీటిని కలిపి 'కార్డియోవాస్కులర్-కిడ్నీ-మెటబాలిక్' (సీకేఎం) సిండ్రోమ్‌గా చూడాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ మూడు సమస్యలూ ఉన్నవారు పదేళ్లలోపు గుండె జబ్బులతో మరణించే ప్రమాదం 30 నుంచి 50 శాతం వరకు అధికంగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో ఏటా దాదాపు 25 లక్షల మంది ఇలాంటి సమస్యలతో అకాల మరణం చెందుతున్నారని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. వీరికి అవసరమైన మూడు కీలక ఔషధాలను (రెనిన్-యాంజియోటెన్సిన్ బ్లాకర్స్, ఎస్జీఎల్‌టీ2 ఇన్హిబిటర్లు, స్టాటిన్లు) కలిపి వాడుతున్న రోగులు 20 శాతం కన్నా తక్కువ ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

భారతీయుల కోసం కొత్త ప్రమాణాలు

పాశ్చాత్య దేశాల ప్రజలతో పోలిస్తే భారతీయుల శరీర తత్వం భిన్నంగా ఉంటుంది. ఇక్కడ చాలామంది 'థిన్-ఫ్యాట్' రకానికి చెంది ఉంటారు. అంటే, పైకి సన్నగా కనిపించినా, అంతర్గత అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. దీనివల్ల చిన్న వయసులోనే గుండె జబ్బుల ముప్పు పెరుగుతోంది. అందుకే, పాశ్చాత్య దేశాల బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) కొలతలు మనకు సరిపోవని నిపుణులు తేల్చారు. భారతీయులకు బీఎంఐ 23 దాటితే అధిక బరువుగా, 27.5 దాటితే స్థూలకాయంగా పరిగణించాలని సూచించారు. పురుషుల్లో నడుము చుట్టుకొలత 90 సెం.మీ, స్త్రీలలో 80 సెం.మీ మించకూడదని పేర్కొన్నారు. అమెరికా రిస్క్ కాలిక్యులేటర్లకు బదులుగా, మన దేశ ప్రజల సమాచారంతో 'ఇండియా-ప్రివెంట్' పేరుతో ప్రత్యేక రిస్క్ అసెస్‌మెంట్ వ్యవస్థను రూపొందించాలని ప్రతిపాదించారు.

బరువు తగ్గాలనుకుంటున్నారా? ఆకలేస్తే ఈ 10 స్నాక్స్‌ట్రై చేయండి!



బరువు తగ్గాలంటే స్నాక్స్ పూర్తిగా మానాల్సిన అవసరం లేదంటున్న నిపుణులు

మసాలా మజ్జిగలో ప్రోటీన్.. దీంతో ఎక్కువ సేపు కడుపు నిండిన భావన

చిలగడదుంపతో తీపి కోరికకు చెక్ పెట్టడంతో పాటు కాంప్లెక్స్ కార్బ్స్

పరిమితంగా తీసుకుంటే పనీర్, డార్క్ చాక్లెట్, పీనట్ బటర్ కూడా మంచివే

వేయించిన పనీర్ ముక్కలు, పుచ్చకాయ, నట్స్ కూడా మంచివే!

బరువు తగ్గాలంటే స్నాక్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. భోజనాల మధ్య ఎక్కువ గ్యాప్ వస్తే మరింత ఆకలి వేయొచ్చు. దీంతో తర్వాతి భోజనంలో ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది. అందుకే ఆకలిని అదుపులో ఉంచే స్నాక్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ఎన్డీటీవీ కథనం ప్రకారం.. పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా 10 స్నాక్స్ సూచించారు. అవేంటో చూద్దాం.

1. మసాలా మజ్జిగ: ఈ లిస్ట్‌లో మసాలా మజ్జిగకు మొదటి స్థానం ఇచ్చారు. ఇందులో ప్రోటీన్ ఉండటంతో ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుందని లవ్‌నీత్ బాత్రా చెబుతున్నారు.

2. కాల్చిన చిలగడదుంప: చిలగడదుంపలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. తీపి తినాలనిపించినప్పుడు కూడా ఇది మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని నిపుణురాలు సూచించారు.

3. మరమరాల చాట్: మరమరాలతో తయారు చేసే చాట్ పెద్ద పరిమాణంలో తిన్నా కేలరీలు ఎక్కువగా చేరకుండా చూసుకోవచ్చని ఆమె చెబుతున్నారు. ఇందులో కూరగాయలు కలిపితే మరింత పోషకాహారంగా మారుతుంది.

4. కూరగాయలు.. శనగల పేస్ట్: కీర, క్యారెట్ వంటి కూరగాయల ముక్కలను శనగలతో తయారు చేసిన పేస్ట్ (హమ్మస్)తో కలిపి తినొచ్చు. కూరగాయల నుంచి ఫైబర్, శనగల పేస్ట్ నుంచి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. తేలికగా ఉండే ఈ స్నాక్ ఆకలిని కొంతసేపు అదుపులో ఉంచుతుంది.

పప్పు ఇలా వండుతున్నారా? పోషకాలు తగ్గిపోవచ్చు..



పప్పులను ఎలా వండుతున్నాం? ఎలా తింటున్నామన్నది కూడా ముఖ్యమంటున్న నిపుణులు

పప్పులను వండే ముందు కనీసం రెండు గంటలు నానబెట్టాలని సూచన

సహజంగా కనిపించే అన్‌పాలిష్డ్ పప్పులను ఎంచుకోవడం మంచిదని సలహా

ఒకే రకం పప్పు తినడం కంటే రకాలు మార్చి తినడం మంచిదంటున్న నిపుణులు

పప్పుతో సలాడ్లు, స్నాక్స్, రొట్టెల వంటివి చేసుకుంటే రోజూ తినే అవకాశం ఉంటుందని సూచన

భారతీయ వంటకాల్లో పప్పుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. కందిపప్పు, పెసరపప్పు, మినప్పప్పు ఇలా రకరకాల పప్పులు మన రోజువారీ ఆహారంలో భాగంగా ఉంటాయి. ఇవి ప్రొటీన్లు, ఇతర పోషకాలు అందించడంతో పాటు జీర్ణక్రియకు కూడా మేలు చేస్తాయి. అయితే పప్పును ఎలా వండుతున్నాం? ఎలా తింటున్నామన్నది కూడా చాలా ముఖ్యం. కొన్ని చిన్న పొరపాట్ల వల్ల పప్పులోని పోషకాలు తగ్గిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

పప్పును ముందుగా నానబెట్టాలి

పప్పును వండే ముందు కనీసం రెండు గంటలు నీటిలో నానబెట్టడం మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పప్పులో ఉండే ఫైటిక్ యాసిడ్ వంటి యాంటీ న్యూట్రియెంట్లు తగ్గుతాయి. దీంతో పప్పులోని ప్రొటీన్‌ను శరీరం మెరుగ్గా గ్రహించే అవకాశం ఉంటుంది. అయితే పప్పును నానబెట్టిన నీటిని పారబోయకూడదు. నానబెట్టే సమయంలో బి, సి విటమిన్లలో కొంత భాగం నీటిలోకి చేరుతుంది. ఆ నీటిని పారబోస్తే ఈ పోషకాలు కూడా వృథా అవుతాయి. అయితే నానబెట్టే ముందు పప్పును మూడు నాలుగు సార్లు శుభ్రంగా కడగాలి. దుమ్ము, పాలిష్, ఇతర మలినాలు తొలగిన తర్వాతే నానబెట్టాలి.

మెరిసే పప్పులు వద్దు

నిపుణుల సూచనల ప్రకారం.. పప్పు ఎంపికలోనూ జాగ్రత్త అవసరం. మెరుస్తూ కనిపించే పప్పులను కాకుండా సహజంగా కనిపించే అన్‌పాలిష్డ్ పప్పులను ఎంచుకోవడం మంచిది. వీటిలో సహజ పోషకాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.

ఒకే పప్పుతో ఆగిపోవద్దు

రోజూ ఒకే రకం పప్పు తినడం కంటే రకాలు మార్చి తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఒక్కో రకం పప్పులో ఒక్కో రకమైన పోషకాలు ఉంటాయి. అందుకే కందిపప్పు, పెసరపప్పు, మినప్పప్పు వంటి వాటిని ఆహారంలో మారుస్తూ తీసుకోవచ్చు. పప్పుతో సలాడ్లు, స్నాక్స్, రొట్టెల వంటి వంటకాలు కూడా చేసుకోవచ్చు. ఇలా రకరకాలుగా తీసుకుంటే రోజువారీ ఆహారంలో పప్పును సులభంగా భాగం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు

సైక్లింగ్‌తో వీర్యకణాల సంఖ్య తగ్గుతుందా?



ఎక్కువసేపు సైక్లింగ్ చేస్తే వీర్య నాణ్యతపై ప్రభావం

వారానికి 5 గంటలకు పైగా సైక్లింగ్‌తో ప్రమాదం

వృషణాల వేడి, ఒత్తిడి ప్రధాన కారణాలని డాక్టర్ల వివరణ

సరైన సీటుతో ఒత్తిడిని తగ్గించుకునే ఛాన్స్

సైక్లింగ్ మధ్యలో విరామాలు తీసుకోవాలని డాక్టర్ల సూచన

సైక్లింగ్ మంచి కార్డియో వ్యాయామం. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు బరువు నియంత్రణకు, కండరాల బలోపేతానికి ఉపయోగపడుతుంది. అయితే ఎక్కువ సమయం, తీవ్రంగా సైక్లింగ్ చేసే పురుషుల్లో వీర్య నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే దీనివల్ల శాశ్వతంగా సంతానలేమి వస్తుందని మాత్రం నిర్ధారణ కాలేదు.

ఎక్కువసేపు సైక్లింగ్‌తో ఇబ్బందేనా?

సాధారణంగా 20-30 నిమిషాల పాటు సరదాగా సైక్లింగ్ చేయడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వారానికి 5 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సైక్లింగ్ చేసే పురుషుల్లో తక్కువ వీర్యకణాల సంఖ్య కనిపించే అవకాశం పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎక్కువసేపు సైకిల్ సీటుపై కూర్చోవడం వల్ల జననాంగాల మధ్య భాగంపై ఒత్తిడి పెరుగుతుంది. వృషణాల చుట్టూ ఉష్ణోగ్రత పెరగొచ్చు. రక్తప్రసరణ కూడా కొంతకాలం తగ్గొచ్చు. ఇవి వీర్యకణాల సంఖ్య, కదలిక, ఆకృతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు.

వేడి, ఒత్తిడి కారణమా?

ఎక్కువసేపు బిగుతైన దుస్తులతో సైక్లింగ్ చేయడం వల్ల వృషణాల ఉష్ణోగ్రత పెరగొచ్చు. సరైన సీటు లేకపోతే నరాలు, రక్తనాళాలపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. సీటు రాపిడి వల్ల చిన్నపాటి గాయాలు, మంట కూడా రావొచ్చు. వీర్యకణాలు తయారై పూర్తిగా అభివృద్ధి చెందడానికి సుమారు రెండున్నర నుంచి మూడు నెలలు పడుతుంది. అందువల్ల జీవనశైలిలో మార్పుల ప్రభావం వెంటనే కాకుండా కొన్ని నెలల తర్వాత కనిపించొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఎక్కువసేపు సైక్లింగ్ చేసే పురుషులు మధ్యలో విరామాలు తీసుకోవాలి. జననాంగాల మధ్య భాగంపై ఒత్తిడి తగ్గించేలా సరైన సీటును ఎంచుకోవాలి. మధ్యలో కట్‌అవుట్ ఉన్న సీట్లు కొంత ఉపశమనం ఇవ్వొచ్చు. ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోకుండా మధ్యమధ్యలో లేచి నిలబడటం కూడా ఉపయోగపడుతుంది. సంతానోత్పత్తి ఆరోగ్యానికి వారానికి 150-180 నిమిషాల మితమైన వ్యాయామం సరిపోతుందని డాక్టర్లు సూచిస్తున్నారు. అతిగా, తీవ్రంగా వ్యాయామం చేయడం కంటే క్రమం తప్పకుండా మితమైన వ్యాయామం చేయడం మంచిదని తెలిపారు.

ఫస్ట్ ఎయిడ్‌లో ఈ తప్పులు చేస్తున్నారా?

ఆపదలో మరింత ప్రమాదం తప్పదు!



గాయపడిన వ్యక్తిని అనవసరంగా కదపొద్దు

స్పృహ లేనివారికి ఆహారం, నీళ్లు ఇవ్వొద్దు

మూర్ఛలో నోట్లో ఏదీ పెట్టొద్దు

కాలిన గాయంపై ఐస్, టూత్‌పేస్ట్ రాయొద్దు

రక్తస్రావంపై కట్టు పదేపదే తీయొద్దు

ఎవరైనా అకస్మాత్తుగా కుప్పకూలినా.. ప్రమాదంలో గాయపడినా.. కాలిన గాయమైనా వెంటనే ఏదో ఒకటి చేయాలని అనిపిస్తుంది. కానీ అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం మాత్రమే కాదు.. సరైన విధంగా స్పందించడం కూడా చాలా ముఖ్యం. తెలియక చేసే కొన్ని ఫస్ట్ ఎయిడ్ చర్యలు పరిస్థితిని మరింత చేయిదాటేలా చేసే ప్రమాదం ఉంది. మరి ఎలాంటి తప్పులకు దూరంగా ఉండాలి?

గాయపడిన వ్యక్తిని వెంటనే కదపొద్దు

రోడ్డు ప్రమాదం, ఎత్తు నుంచి పడటం వంటి ఘటనల్లో గాయపడిన వ్యక్తిని వెంటనే పైకి లేపడం లేదా మరోచోటికి తరలించడం ప్రమాదకరం. వెన్నెముకకు గాయం అయి ఉంటే కదిలించడం వల్ల పరిస్థితి మరింత దిగజారొచ్చు. వెంటనే ప్రమాదం పొంచి లేకపోతే వ్యక్తిని అలాగే ఉంచి వైద్య సాయం కోసం ప్రయత్నించాలి. అయితే శ్వాసకు ఇబ్బంది ఉంటే శ్వాస మార్గాన్ని తెరిచి ఉంచడం ముందుగా చేయాలి.

స్పృహలో లేని వ్యక్తికి నీళ్లు, ఆహారం ఇవ్వొద్దు

బలహీనంగా కనిపిస్తున్నారని.. నీళ్లు లేదా ఆహారం ఇవ్వడం సరికాదు. స్పృహ తగ్గిన వ్యక్తికి సరిగ్గా మింగడం సాధ్యం కాకపోవచ్చు. దీంతో ఆహారం, నీళ్లు శ్వాసనాళంలోకి వెళ్లి ఉక్కిరిబిక్కిరి అయ్యే ప్రమాదం ఉంది. మందులు కూడా ఇవ్వకూడదు. వ్యక్తి శ్వాస తీసుకుంటున్నా స్పృహలో లేకపోతే, వెన్నెముక గాయంపై అనుమానం లేనప్పుడు రికవరీ పొజిషన్‌లో ఉంచవచ్చు.

మూర్ఛ వచ్చినప్పుడు నోట్లో ఏదీ పెట్టొద్దు

మూర్ఛ వచ్చిన వ్యక్తులు నాలుక మింగేస్తారని చాలామందిలో అపోహ ఉంది. అందుకే నోట్లో చెంచా, గుడ్డ, వేళ్ల వంటి వాటిని పెడుతుంటారు. ఇది చాలా ప్రమాదకరం. నోటికి గాయాలు కావచ్చు. శ్వాసకు అడ్డంకి ఏర్పడొచ్చు. మూర్ఛ వచ్చిన వ్యక్తిని బలవంతంగా పట్టుకోవద్దు. చుట్టుపక్కల ఉన్న ప్రమాదకర వస్తువులను తొలగించి రక్షణ కల్పించాలి.

కాలిన గాయంపై ఐస్, టూత్‌పేస్ట్ రాయొద్దు

కాలిన వెంటనే ఐస్, టూత్‌పేస్ట్, వెన్న, నూనె వంటి వాటిని రాయడం మంచిది కాదు. ఇవి గాయాన్ని మరింత తీవ్రం చేయొచ్చు. కాలిన ప్రాంతంపై చల్లటి నీటిని పోయాలి. చర్మానికి అంటుకోని దుస్తులు, నగలను తొలగించవచ్చు. తీవ్రమైన కాలిన గాయాలకు వెంటనే వైద్య చికిత్స అవసరం.

గాయంపై కట్టును పదేపదే తీయొద్దు

తీవ్రంగా రక్తం కారుతున్నప్పుడు శుభ్రమైన గుడ్డ లేదా డ్రెస్సింగ్‌తో గట్టిగా ఒత్తి పట్టాలి.

కత్తి పట్టిన సీతగా సాయి పల్లవి.. అదరగొడుతున్న 'రామాయణం' కొత్త ప్రోమో!



నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'రామాయణం' తాలూకు కొత్త ప్రోమో ప్రస్తుతం సినిమా వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో సీతాదేవిగా నటిస్తున్న సాయి పల్లవి చేతిలో కత్తితో యోధురాలి రూపంలో కనిపించిన విజువల్స్ అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా సినిమాలలో సీతాదేవి పాత్రను కేవలం బాధ్యతాయుతమైన భార్యగా మాత్రమే చూపించడం ఆనవాయితీగా వస్తుండగా, ఈ చిత్రంలో ఆమెలోని ధైర్యసాహసాలు, యోధురాలి కోణాన్ని ఆవిష్కరించేలా మేకర్స్ ఈ ప్రోమోను రూపొందించారు.ఈ విజువల్ వండర్ సినిమాకు సంబంధించిన ఈ కొత్త ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. రణబీర్ కపూర్ రాముడిగా, యష్ రావణాసురుడిగా, సాయి పల్లవి సీతాదేవిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్, హన్స్ జిమ్మర్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 5న దీపావళి కానుకగా ఈ చిత్ర మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: 'రామాయణం' టీమ్‌కు రాజమౌళి ప్రశంసలు

ప్రఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణం పార్ట్-1'పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర దర్శకుడు నితీశ్ తివారీతో పాటు చిత్రబృందాన్ని అభినందిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఏడాది నవంబర్ 5న విడుదల కానున్న ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు.



ధర్మన్‌లో రజనీకాంత్ జోడీగా?



ఇప్పటివరకు వీరిద్దరు కలసి చంద్రముఖి, కుసేలన్, దర్బార్, అన్నాత్తే వంటి చిత్రాల్లో నటించారు. తాజా సమాచారం ప్రకారం రజనీకాంత్ తాజా చిత్రం 'ధర్మన్'లో నయనతార ఓ కీలక పాత్రను పోషించబోతున్నట్లు తెలిసింది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో అగ్ర హీరో కమల్‌హాసన్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు.ఈ సినిమాలో నయనతారను ఓ కీలక పాత్రకోసం ఎంపిక చేశారని, కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత రజనీకాంత్ చిత్రంలో నయనతార నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో సిమ్రాన్, రాశీఖన్నా, శ్రీలీల, రామ్ పోతినేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న విషయం తెలిసిందే.

'ఐ హేట్ మ్యారేజ్' టీజర్ విడుదల..



నేటి తరంలో ప్రేమ, పెళ్లి, కెరీర్ మరియు స్వతంత్ర జీవనంపై యువత ఆలోచనలను ప్రతిబింబిస్తూ తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'ఐ హేట్ మ్యారేజ్' సుగి విజయ్, జుప్సీ భద్ర జంటగా నటిస్తున్న ఈ చిత్రంతో పరమేశ్ రేణుకుంట్ల దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'అప్పుడే పెళ్లా' లిరికల్ వీడియో సాంగ్‌కు సోషల్ మీడియాలో భారీ స్పందన లభించడమే కాకుండా ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర యూనిట్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.టీజర్ విడుదల సందర్భంగా దర్శకుడు పరమేశ్ రేణుకుంట్ల మాట్లాడుతూ.. "ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి జెన్ జెడ్ తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నమే ఈ చిత్రం. జీవితంలో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఇందులో ఉంటుంది.

స్లమ్ డాగ్..ముగించారు!

టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి(కాంబోలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్'(. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్, జేబీ నారాయణరావు కొంద్రోళ్ల నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, టబు, దునియా విజయ్, జరీనా వహాబ్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి బజ్ ఏర్పడింది. మూవీటీమ్ తాజాగా షూటింగ్ అప్‌డేట్ ఇస్తూ సినీప్రియుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన చివరి షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తయిందని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. త్వరలోనే ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. సినిమాలు చూడండిఈ నేపథ్యంలో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను



మరింత వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. సినిమా విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్; డీవోపీ: సామ్ కే నాయుడు; ఎడిటింగ్: సంతోష్ నూజిల్లా; సమర్పణ: ఛార్మీ కౌర్; నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జేబీ నారాయణరావు కొంద్రోళ్ల; రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్.

ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై నేహా శర్మ సీరియస్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన ఫొటోలు, వీడియోలను అనధికారికంగా వాడుతున్న వారిపై బాలీవుడ్ హీరోయిన్ నేహా శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా సృష్టించిన ఏఐ కంటెంట్ తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోందని, ఇలాంటివి పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "నా ఫొటో లేదా పోలికలతో ఏఐ వీడియోలు, ఇమేజ్‌లు సృష్టిస్తున్న వారు వెంటనే ఆపాలి. ఇప్పటికే పోస్ట్ చేసిన కంటెంట్‌ను తక్షణమే తొలగించండి. నా గుర్తింపును ఉపయోగించి కొత్తగా ఎలాంటి ఏఐ కంటెంట్‌ను తయారుచేయవద్దు, ఎడిట్ చేయవద్దు, సర్క్యులేట్ చేయవద్దు" అని ఆమె స్పష్టం చేశారు."ఈ విధంగా నా ముఖాన్ని ఉపయోగించి నన్ను తప్పుగా చిత్రీకరించడం లేదా నా ప్రతిష్ఠ దెబ్బతీయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. నా ముఖాన్ని లేదా పోలికలను అనధికారికంగా ఉపయోగించడానికి నేను అంగీకరించను. ఈ పోస్ట్‌ను



అధికారిక హెచ్చరికగా పరిగణించండి. ఇలాంటి కంటెంట్‌ను సృష్టించిన, పోస్ట్ చేసిన, సర్క్యులేట్ చేసిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ఫేక్ అకౌంట్లు లేదా ఏఐ టెక్నాలజీ వెనుక దాక్కుంటే శిక్ష నుంచి తప్పించుకోలేరు" అని నేహా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని డీప్‌ఫేక్, మార్ఫింగ్ కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో నేహా శర్మ హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.